సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం, 21, ఆగస్టు, 2022

లక్ష్యంపై గురి

- ఆత్మ విశ్వాసంతో సన్నద్ధం కావాలి
- విజయం సాధించే వరకు నిరాశ వద్దు
- విద్యార్థులతో సివిల్స్ 24వ ర్యాంకర్ సాహిత్య ముఖాముఖి



సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఎత్తు లేకున్నా.. ఎంతో ఎత్తుకు..

- డ్వార్ఫ్ క్రీడల్లో రాణిస్తున్న మరుగుజ్జు యువకుడు
- షార్ట్‌పుట్, జావెలిన్ త్రోలో రాణిస్తున్న రవి
- ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు బెంగళూరులో శిక్షణ



సెంటర్‌స్ప్రెడ్‌లో..



హైవేకి 63 హెక్టార్ల అటవీ భూములు కేటాయింపు 8లో

ఎన్‌హెచ్ -516ఇ నిర్మాణానికి 63 హెక్టార్ల రిజర్వుడ్ ఫారెస్టు భూములు కేటాయించేందుకు సర్వే చేస్తున్నట్లు అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ రామ్మోహన్

న్యూస్‌రీల్


కేకే లైన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం

- విద్యుత్ తీగలపై విరిగిపడిన చెట్టుకొమ్మలు

అనంతగిరి: మండలంలోని కొత్తవలస–**కిరండూ**ల్(కేకే)లైన్‌లో రైళ్ల రాకపోకలకు శుక్రవారం రాత్రి సుమారు రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడింది. చిమిడిపల్లి, తైడ రైల్వేస్టేషన్ల మధ్యలో ఓహెచ్‌సీ విద్యుత్ తీగలపై చెట్టుకొమ్మలు విరిగి పడ్డాయి. దీంతో ఏర్పడిన సాంకేతిక లోపం వల్ల రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని, యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. అర్ధ రాత్రి విశాఖపట్నం నుంచి జగదల్‌పూర్ వెళుతున్న ఎక్స్‌ప్రెస్‌ను శివలింగపురం రైల్వేస్టేషన్‌లో, జగదల్‌పూర్ నుంచి విశాఖపట్నం వెళుతున్న ఎక్స్‌ప్రెస్‌ను బొర్రా రైల్వేస్టేషన్‌లో నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ తీగల పునరుద్ధరణ అనంతరం రాత్రి నుంచే కేకేలైన్‌లోని యథావిధిగా రాకపోకలు సాగాయి.

అటవీ సరిహద్దుల గుర్తింపు పూర్తి

- విశాఖ సర్కిల్ పరిధిలో 6.57 లక్షల హెక్టార్లు
- రాజమండ్రి సర్కిల్ పరిధిలోకి అల్లూరి జిల్లాలో రెండు డివిజన్లు
- అనకాపల్లి జిల్లాలో సోషల్ ఫారెస్ట్ విభాగం హెడ్‌క్వార్టర్ ఏర్పాటు



సాక్షి, విశాఖపట్నం : జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ నేపథ్యంలో అటవీ భూభాగ విభజన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసింది. సర్కిళ్ల వారీగా హద్దులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నం సర్కిల్ పరిధిలో ఐదు జిల్లాలున్నట్టు పేర్కొంది. ఈ పరిధిలో మొత్తం 6.57 లక్షల హెక్టార్ల అటవీ విస్తీర్ణం ఉన్నట్టు నిర్ధారించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో రెండు డివిజన్లను మాత్రం రాజమండ్రి సర్కిల్‌కు కేటాయించారు. సామాజిక అటవీ విభాగం హెడ్‌క్వార్టర్స్‌ని అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

ఉత్తరాంధ్ర జిల్లాలను విశాఖ సర్కిల్ పరిధిలో ఉంచారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం **మన్యం, అనకాపల్లి జిల్లాలు విశాఖ సర్కిల్ పరిధిలో ఉం**టాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం, చింతూరు ఫారెస్ట్ డివిజన్లు మాత్రం రాజమండ్రి సర్కిల్ పరిధిలో ఉండనున్నాయి. పాడేరు, చింతపల్లి అటవీ డివి**జన్లు విశాఖపట్నం సర్కిల్‌లో ఉన్నాయి. విశాఖపట్నం సర్కి**ల్‌లో మొత్తం 6,57,417.47 హెక్టార్లున్నట్టు గుర్తించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లకు సంబంధించి మొత్తం నాలుగు లక్షల హెక్టార్లు

మిగతా 2వ పేజీలో ▸

భారీగా గంజాయి స్వాధీనం



పెదబయలు పోలీసులు పట్టుకున్న గంజాయి, నిందితులు

- రెండు మండలాల్లో 2,795 కిలోల పట్టివేత - 2లో

మ్యుటేషన్ వేగవంతం

- జేసీ శివ శ్రీనివాసు

సాక్షి,పాడేరు: భూములు, ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే మ్యుటేషన్ చేయాలని జేసీ జె.శివ శ్రీనివాసు ఆదేశించారు. చింతపల్లి తహసీల్దార్ కార్యాలయం నుంచి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన వారికి ఈ–కేవైసీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా లబ్ధి చేకూర్చాలని తెలిపారు. భూ రికార్డులను తాజా పరిచే పనులు త్వరగా చేయాలన్నారు. స్పందనలో అందిన దరఖాస్తులను పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఇళ్ల పట్టాలు, స్థలాల పంపిణీ వేగవంతం చేయాలని, మరణించిన, మైగ్రేట్ అయిన వారిని అనర్హులుగా గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. మ్యుటేషన్‌లో కాని, స్పందనకు వచ్చే అర్జీలను కానీ సరైన కారణం లేకుండా తిరస్కరిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వీడియో సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసు

మీ సేవ ద్వారా అన్ని సేవలను సకాలంలో అందజేయాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరకులను క్రమంగా పంపిణీ చేయాలని, జిల్లాలో చెరువులను వాటర్ బాడీలను గుర్తించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో బి.దయానిధి, వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, అన్ని మండలాల తాహసీల్దార్‌లు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

రాకపోకలు ప్రారంభం



ఆంధ్రా, తెలంగాణ నడుమ జాతీయ రహదారిపై కొనసాగుతున్న రాకపోకలు

- గ్రామాలను వీడుతున్న వరదనీరు 2లో

క్లుప్తంగా...

డౌనూరు వినాయకుని ఆలయంలో చోరీ

- హుండీని పగులగొట్టిన దొంగలు



డౌనూరులో వినాయకుని ఆలయం

కొయ్యూరు : డౌనూరు వినాయకుని ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. దొంగలు పట్టుకు పోయిన సొమ్ము సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. డౌనూరుకు కొంత దూరంలో ఆలయం ఉంది. అటు చింతపల్లి వెళ్లే వారు అటు నుంచి నర్సీపట్నం వచ్చే ప్రయాణికులు అక్కడ వాహనాలను ఆపి వినాయకుడిని పూజిస్తారు. దీనిలో భాగంగా అక్కడ హుండీని ఏర్పాటు చేశారు. దొంగలు గేటు తాళం పగులగొట్టి హుండీలో డబ్బును పట్టుకుపోయారు. ఆలయం గ్రామానికి కొంద దూరంలో ఉంది. దీని మూలంగా అక్కడకు ఎవరు వస్తున్నారో వెళ్తున్నారో గమనించే వారు ఉండడం లేదని, దీనిని గమనించిన దొంగలు చోరికి పాల్పడ్డారని స్థానికులు చెబుతున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు

భారీగా గంజాయి స్వాధీనం



చింతపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

చింతపల్లి/చింతపల్లిరూరల్/పెదబయలు: జిల్లాలో రెండు మండలాల్లో 2,795 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి మండలం పోతురాజుగున్నల వద్ద 1,771 కిలోలు, పెదబయలు మండలం సీతగుంట పంచాయతీ రోగులపేల జంక్షన్ వద్ద 1,024 కిలోల గంజాయిని పట్టుకున్నారు. పోతురాజుగున్నల వద్ద రెండు వాహనాల్లో తరలిస్తున్న గంజాయిని శనివారం స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్ట్ చేశామని ఇన్‌చార్జ్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు.రెండు బొలేరో వాహనాల్లో మైదాన ప్రాంతాలకు అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్టు తమకు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు వాహనాలు తనిఖీ చేయగా రూ.50 లక్షలు విలువ చేసే గంజాయి పట్టుబడిందన్నారు. జి.మాడుగుల మండలం కమ్మరిగొయ్యికు చెందిన వంతల సుభద్రరావు పట్టుబడగా మరో 8 మంది పరారైనట్టు తెలిపారు. త్వరలోనే వారిని కూడా పట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో అన్నవరం ఎస్ఐ ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు. పెదబయలు మండలం రోగులపేట జంక్షన్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా 1,024 కిలోల గంజాయి శనివారం సాయంత్రం పట్టుబడినట్టు పెదబయలు ఎస్ఐ మనోజ్‌కుమార్ తెలిపారు. ఐదుగురుని అరెస్టు చేశామని, వ్యాన్, జీపు, నాలుగు ద్విచక్రవాహనాలు సీజ్ చేశామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.20 లక్షలు ఉంటుందని చెప్పారు.

రాకపోకలు ప్రారంభం



పంద్రాజుపల్లి కాజ్‌వేపై నిలిచిఉన్న వరద నీరు

చింతూరు/కూనవరం: విలీన మండలాల్లో వరద క్రమంగా తగ్గుముఖం పడుతోంది. ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం, చింతూరు మండలాల్లో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగుల దిగువకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించారు.

జాతీయ రహదారి–30పైకి వరదనీరు చేరడంతో మన రాష్ట్రం నుంచి తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌కు పది రోజులుగా రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. చింతూరు మండలం చట్టి, చిడుమూరు వద్ద రహదారిపై నిలిచి ఉన్న వరదనీరు తొలగడంతో శనివారం ఉదయం నుంచి రాకపోకలు ప్రారంభమయ్యాయి. పది రోజులుగా చట్టి, చిడుమూరు, సింగన్నగూడెం వద్ద పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనాల డ్రైవర్లు ఊపిరి పీల్చుకున్నారు. చింతూరు, కుయిగూరు నడుమ వరదనీరు ఇంకా రహదారిపై నుంచి తొలగక పోవడంతో ఒడిశాకు రాకపోకలు ప్రారంభం కాలేదు. చింతూరు, వీఆర్‌పురం మండలాల మధ్య కూడా రాకపోకలు పునరుద్ధరణ జరగలేదు. మరోవైపు జల్లివారిగూడెం, అత్తాకోడళ్ల, సోకిలేరు, చంద్రవంక, కుయిగూరు, చీకటివాగుల వరదనీరు ఇంకా రహదారిపైనే నిలిచి ఉండడంతో చింతూరు మండంలోని 30 గ్రామాలకు రాకపోకల్లో ఆటంకం ఏర్పడుతోంది. గోదావరి వరద ఉధృతికి కూనవరం మండలం పోలిపోక వద్ద పలుచోట్ల రహదారి కొట్టుకుపోయింది. కూనవరం నుంచి చింతూరు రహదారిలో పంద్రాజుపల్లి కాజ్‌వేపై వరద నీరు నిలబడి ఉండడంతో పాటు కూనవరం– భద్రాచలం రహదారిపై పోలిపాక వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు కొట్టుకుపోయి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కూనవరం నుంచి భద్రాచలం, చింతూరు వెళ్లేందుకు వీలు పడడం లేదు. పోలిపాక వద్ద కొట్టుకుపోయిన రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. 40 రోజుల నుంచి కూనవరం–భద్రాచలం రోడ్డు వరద ముంపులో ఉండడంతో నిత్యావసరాలు, కూరగాయలు తెచ్చుకునే అవకాశం లేకపోయిందని వాపోయారు. వరద క్రమేపీ తగ్గుతుండడంతో వరదముంపు గ్రామాలకు వాహనాల ద్వారా అధికారులు నిత్యావసర సరకులను పంపుతున్నారు. సురక్షిత ప్రదేశాల్లో తలదాచుకున్న బాధితులు తిరిగి తమ ఇళ్లకు చేరుకుంటున్నారు.

ఫ్లిప్‌కార్ట్ కేసును ఛేదించిన పోలీసులు

- ఇద్దరు అరెస్టు
- రూ.18 లక్షలు రికవరీ



రికవరీ చేసిన నగదు, నిందితులతో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ గోవిందరావు, సిబ్బంది

నర్సీపట్నం : ఫ్లిప్‌కార్ట్ బ్రాంచిలో నగదు చోరీ కేసును పోలీసులు చేధించారు. దీనిపై శనివారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాసరావు కేసు వివరాలను వెల్లడించారు. మూడు రోజుల క్రితం నర్సీపట్నం ఫ్లిప్‌కార్ట్ బ్రాంచ్‌లో రూ.18 లక్షల నగదు మాయమైనట్టు పోలీసులకు బ్రాంచ్ నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. నగదు ఉంచిన లాకర్ పగులకొట్టకుండా ఉండడం , సీసీ కెమెరాలను నిలిపివేయడం, టచ్ అలారం పనిచేయకుండా ఆఫ్ చేసి ఉండడాన్ని బట్టి పోలీసులు ముందుగా సంస్థలో పనిచేసే సిబ్బందే ఈపని చేసి ఉంటారని భావించి, ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. సంస్థ బ్రాంచిని ఇటీవల నర్సీపట్నం నుంచి పెదబొడ్డేపల్లికి మార్పు చేయడం వల్ల బ్యాంకులో నగదు జమ చేసేందుకు సాంకేతిక పరమైన కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. దీనివల్ల బ్రాంచిలో నగదు నిల్వ ఉండిపోయింది. సంస్థలో పని చేసే నర్సీపట్నం శారదానగర్‌కు చెందిన లంక సత్య రమేష్ కుమార్ అనే వ్యక్తి దీంట్లో కొంత నగదును సొంత ఖర్చులకు వినియోగించుకున్నాడు. దీన్ని భర్తీ చేయలేని పరిస్థితిలో ఉన్న రమేష్ తన స్నేహితుడు కొత్తకోటకు చెందిన రవితేజ అనే వ్యక్తితో మాట్లాడి చోరీ చేసేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేసి, తాళం టేబుల్‌లో ఉంచుతానని చెప్పాడు. ఇద్దరికి చెరో సగం తీసుకునేట్టు ఒప్పందం చేసుకున్నారు. ఇద్దరూ అనుకున్నట్టుగానే రూ.18 లక్షలు చోరీ చేసి, చెరో సగం పంచుకున్నారు. పోలీసు విచారణలో ఈ విషయాలు ఇద్దరు వ్యక్తులు వెల్లడించడంతో వారిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.18 లక్షలు నగదును రికవరీ చేసినట్టు సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కేసును ఎస్ఐలు గోవిందరావు, ధనుంజయనాయుడు, క్రైం హెడ్‌కానిస్టేబుల్ ఛేదించారని సీఐ వెల్లడించారు.

అటవీ సరిహద్దుల గుర్తింపు పూర్తి

▶ 1వ పేజీ తరువాయి రాజమండ్రికి కేటాయించకపోతే.. మొత్తం 10 లక్షలకు పైగా హెక్టార్లతో అతి పెద్ద అటవీ విస్తీర్ణం ఉన్న సర్కిల్‌గా విశాఖపట్నం ఉండేది. విభజించడంతో ప్రస్తుతం అటవీ విస్తీర్ణం పరంగా రెండో స్థానంలో నిలిచింది. అనకాపల్లి జిల్లా కేంద్రంలో సోషల్ ఫారెస్ట్ విభాగం హెడ్‌క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

విశాఖపట్నం సర్కిల్ పరిధిలో అటవీ భూభాగం వివరాలు..

రెవెన్యూ జిల్లా	డివిజన్	విస్తీర్ణం (హెక్టార్లలో)	పరిధిలో ప్రాంతాలు
అల్లూరి	పాడేరు	1,97,872.9	పాడేరు, పెదబయలు, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు, హుకుంపేట, అరకు, అనంతగిరి, జి.మాడుగుల
అల్లూరి	చింతపల్లి	1,97,181.02	చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు, జి.మాడుగుల
విశాఖపట్నం	విశాఖపట్నం	14,512.02	విశాఖపట్నం జిల్లాలోని ప్రాంతాలు
అనకాపల్లి	అనకాపల్లి	78,311.86	అనకాపల్లిజిల్లాలోని ప్రాంతాలు
పార్వతీపురం మన్యం	పార్వతీపురం	1,07,724.57	పార్వతీపురం జిల్లాలోని ప్రాంతాలు
విజయనగరం	విజయనగరం	17,240.15	విజయనగరం జిల్లాలోని ప్రాంతాలు
శ్రీకాకుళం	శ్రీకాకుళం	44,574.95	శ్రీకాకుళం జిల్లాలోని ప్రాంతాలు
మొత్తం	--	6,57,417.47	

జీసీసీ స్టాల్ ఏర్పాటుకు స్థల పరిశీలన



చాపరాయి వద్ద కాఫీ స్టాల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న జీసీసీ అధికారులు

డుంబ్రిగుడ: పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం వద్ద అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జీసీసీ బ్రాంచి మేనేజర్ బుక్కా వెంకటేశ్వర్లు చెప్పారు. జీసీసీ చైర్‌పర్సన్ స్వాతి శోభారాణి ఆదేశాల చాపరాయి పర్యాటక ప్రాంతంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్నామన్నారు. నివేదికను చైర్‌పర్సన్‌కు పంపిస్తామన్నారు. స్టాల్ ఏర్పాటు చేస్తే జీసీసీకి ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ విషయంపై స్థానిక నాయకులతో మాట్లాడినట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు సింహాచలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురు, జీసీసీ సిబ్బంది గురు, సింహాద్రి తదితరులున్నారు.

గుర్రగరువులో 148 మందికి వైద్యసేవలు



చిన్నారికి రక్త పరీక్షచేస్తున్న వైద్య సిబ్బంది

సాక్షి,పాడేరు : మోదాపల్లి పంచాయతీ గుర్రగరువులో ఈదులపాలెం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది శనివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి, 148 మందికి వైద్యసేవలు అందించారు. ఈ గ్రామంలో ఇద్దరు శిశువులు మృతి చెందడంతో పాటు 12 మంది చిన్నారులు జ్వరాలతో బాధపడుతుండడంతో ప్రభుత్వ యంత్రాంగం స్పందించింది. కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ, ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డీఎంహెచ్‌వో బి.సుజాత ఆదేశాల మేరకు ఈదులపాలెం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనాగేశ్వరి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న 42 మంది రోగులకు రక్తపరీక్షలు చేశారు. కోవిడ్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ బి.గున్నమ్మ, ఎల్‌టీ పి.ఎస్.కుమార్, ఎంపీహెచ్‌ఏలు టీఎంఎల్ నాయుడు, జి.గాయత్రి, జె.రాజేశ్వరి, ఆరోగ్య మిత్ర జె.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తారంగా వర్షాలు



పాడేరులో కురుస్తున్న వర్షం

సాక్షి, పాడేరు : జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. అన్ని మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాలు, ఘాట్ రోడ్డు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. గెడ్డలు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. మత్స్యగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. పాడేరు డివిజన్‌లోని జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు, చింతపల్లి, జి.కె.వీధి, డుంబ్రిగుడ మండలాల్లో వర్షాలు కురిశాయి. రంపచోడవరం డివిజన్‌లోని పలు మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది.



DRIVING SCHOOL

■ ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఓం శ్రీ సాయిరాం లేడీస్ స్కూటర్ డ్రైవింగ్ స్కూల్ ESTD : 2000 స్త్రీలకు సంస్కారవంతమైన నమ్మకమైన శిక్షణకై సంప్ర॥ లక్ష్మీ భవాని సీనియర్ ట్రైనర్. ఫోన్ : 94409 93418, 94404 27769 [V- 5201]

VEHICLES FOR SALE

■ **10 Tyres Ashoka Leyland Oil** Tanker-2 is for Sale, Ashoka Leyland Bus (50+1) Seats is For Sale. Cont : 98491 25474, 98491 64964 [V- 11241]



■ **TMU University : Largest** University in India : AGBSC @ ICAR, B.Tech, B.Sc : Forensic / BDS / Pharma.D, Call : 99597 78999 [V- 269]

HOME TUTIONS

■ **S.S.HOme Tutions LKG - PG SSC** / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3012]

TUITION

■ **Maths Tuition in Line with** NCERT/JEE for 9th, 10th Students by Experienced Engineer at Gajuwaka. Contact 8639645738 [HA-4170]



■ సైట్స్, పొలాలు, ఇల్లు కొనబడును, అమ్మబడును. వాటిపై ఫైనాన్స్ ఇవ్వబడును. Ex.Servicemen సైట్స్ NOC చేయబడును. కోర్టుకేసులో వున్న సైట్స్ తీసుకోబడును. ఫోన్ : 96663 47777 [V- 791146]

■ తగువులు ఉన్న భూమి గొడవ లేకుండా సెటిల్‌మెంట్ చేయబడును, ఒరిస్సా లో అగ్రికల్చర్ Lands చౌకగా లభించును. ఫోన్ : 78558 17273 [V- 778024]

FLAT FOR SALE

■ **Luxury 3 BHK Flat 1600 Sft. for Sale** in Sujathanagar Very near to BRTS Road (50 Mtrs) with Poshly furnished and High end Amenities. Ph : 78934 42101 [V- 791144]

■ **Ready to occupy New 2 B/R 1127 Sft. Flat** with Parking at Atchutapuram Rs 25 Lakhs. Loan Available & VUDA Approved Plot for Sale at ATCHUTAPURAM. Ph : 95507 37266 [V- 1388]

■ **2 BHK 950 Sft E/W Facing Flats,** Ready to Occupy, Close to NH Road, Project in VMRDA Layout, 28 Lakhs (Including Eminities) at Tagarapuvalasa. Ph : 98667 46418 [V- 1372]

■ **2 BHK Flats for sale, 1000 Sft. North** and South Facing, Opp. Automotive Jn. Maddilapalem, 50 mtrs to NH-5. Ph : 99539 94059, 95020 55575 [V- 9583]

■ ఇండస్ట్రియల్ ప్లాట్ ఫర్ సేల్ : అనకాపల్లి జిల్లా, కొత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో NH కి 100 గజాల దూరంలో, 896 గజాల షెడ్డు, 70 HP ట్రాన్స్ ఫార్మర్, అన్ని వసతులతో సహా అమ్మకం. వెంటనే సంప్ర : 77991 83399 [V-778112]

■ **New 2 BHK Flat 1000 Sft., 2nd** Floor, North & South Facing Available, Sec-9, MVP Colony. Ph : 91825 95262 [V- 2249]

■ **Flat For Sale : Ready to Occupy, 1460 Sft** Individual Block, Free Car Parking, 60 ft GNT Master Plan Road. Opp : Shivajinagar, Sanivada. Cont : 99493 04786, 94402 21200 [V-780458]

■ **Santhipuram Commercial Space** 1100 Sft. & 2200 Sft. Madhurawada, Midilapuri Colony, New 2 B/R 1200 Sft. (North). Ph : 98496 66274 [V- 791124]

■ విశాఖపట్నంలో నేషనల్ హైవేపై అనుకొని 16 లక్షలకే 2BHK ఫ్లాట్స్ కలదు. లోన్స్ సౌకర్యం కలదు. 10,000/- రెంట్ ఇవ్వబడును. ఫోన్ : 99665 72345, 77807 93661 [V- 5203]

■ **425 Sq.yds Opp. Ramakrishna** School, Near NSTL & 1160 Sft. Flat @ Santhi Nagar, NAD is for sale. Intrested May Contact : 89199 95990 [V- 791206]

■ **2 BHK Flat for sale 850 Sft.** East Facing, Kurmannapalem, VUDA Phase - 6. Ph : 99491 99599, 88974 49236 [V- 780456]

■ **3 BHK Flats 1250 Sft North &** South Facing with Super Delux Facilities for Sale at P.M.Palem. Ph : 77300 77282, 91336 14883 [V-541]

■ **Dlx. Flat for Sale, 1100 Sft. 2** BHK E/F, W/F, Nr. Sujathanagar, Very Close to BRTS Road, ready to Occupy. Cont : 98666 66900, 97003 67967 [V-1115]

■ **650, 560 Sft 2 BHK East facing** two wheeler parking at Board School back side, Allipuram. Ph : 91215 38353 [V- 5175]

■ **Opp : Timpany School, 2 Flats Newly** Renovated, 2 B/R East (65L) & West, Facing (67L) Singly / Jointly 2300 Sft. Ph : 98661 72502, 94402 23578 [V- 582]

■ **Individual Flats, Ready to Occupy 1800** Sft. N/F, Ground, 1st & 5th Floor, Luxury Segment Nr. Panorama Hills, Revenue Layout, Midhilapuri Colony. Ph : 90002 92345 [V- 3667]

■ **900 Sft East, West facing lift,** Car parking Masjid Road Back side of SBI ATM, Kailasapuram. Ph : 91215 38353 [V- 5192]

■ సుజాతనగర్ **BRTS** మెయిన్‌రోడ్ నుండి 1 కి.మీలో అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 850 E/F, 815 N/F, 685 E/F Sft. ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర : 92463 22234, 80197 32899 [V- 1095]

■ **36 Laksh, 880 Sft. 2 BHK North &** South Facing, Car Parking, Sheela Nagar Venkateswara Colony NH-5 to 200 Matas distance. Ph : 73306 75464, 91336 49558 [V-1140]

■ పెందుర్తి ప్రశాంతి నగర్ పోర్ట్ కళ్యాణ మండపం వద్ద 167గ॥ ఫ్లోర్ వైజ్ 1500Sft E/F, 3BHK, VUDA అమ్మకం. BRTS రోడ్ దగ్గరగా. 9131871713, 9494712018 [G-4875]

■ **2BHK 1000Sft., 3BHK 2000 Sft.** all amenities. Under Constructions at Anits Engg. College., Tagarapuvalasa. 7306657599, 6305223737 [G-4980]

■ **Simhapuri VUDA, 2.5BHK, 950 SQ.FT,** Lift, 80 Sq.FT C.PKG, E face 1st Floor & W Face 2nd floor flats, Nr.BRTS RD. UDS 55 Sq.yrds. ph. 9966784791 [G-4981]

■ కృష్ణరాయపురం, వేపగుంట, 2B/R, కార్ పార్కింగ్, లిఫ్ట్, వాస్తు, నిర్మాణం జరుగుతుంది. 30లక్షలు మాత్రమే. Cash parties including registration. Ph: 9246628802 [G-4982]

■ **Madhurawada 1750 SFT** Flats P.M Palem 1st Bus Stop Sankitaka college Road. Ph: 9440129192, 9615566666 [H-783482]

FOR SALE

■ 12 లక్షలకే, 200 చ.గ., **VMRDA** L.P, 30x60 ఉత్తరముఖం, 40' రోడ్డు, అయ్యన్నపాలెం దరి, పినగాడి నుండి K కోటపాడు రోడ్డుకు దగ్గరలో Ph: 9490131713 [WB-23496]

HOUSE FOR SALE

■ నర్సీపట్నంలో నుండి 5 కి॥మీ॥ దూరంలో గల గుండుపాల గ్రామము నందు 2 BHK పిల్లర్స్‌తో కట్టబడిన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర : 99634 11924 [V- 3668]

LAND FOR SALE

■ విశాఖ - నర్సీపట్నం అడ్డురోడ్ జంక్షన్‌కి 2 కి.మీలో దూరంలో 3.6 Acr & యలమంచిలి NH-16 కి దగ్గరలో పెనుగొల్లు ధర్మవరంలో 2.8 Acr అమ్మకం. సంప్ర : 99490 02311, 91103 63849 [V- 791212]

■ **10 Cents Land for sale at** K.D.Peta, Gullagonda Mandal, Narsipatnam, Anakapalli District. Cont : 90000 83783 [V- 9582]

■ తగరపువలస "Y" జంక్షన్ పోలిపల్లి నేషనల్ హైవే ఫేసింగ్‌తో 20 సెంట్లు (1000 చ॥గ॥) కమర్షియల్ సైట్, ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకంనకు కలదు. ఆల్ కమర్షియల్ పర్పస్‌కు అనుకూలం. ఫోన్ : 76720 16183 [V-1230]

■ **9.6 Acres Agricultural Land for** Sale. S.L. Nagar, Pedapudi Village Butchayyapeta Mandal, Anakapalli Dist. Cont : 92471 02618 [V- 5191]

■ **1.34 Acres Land, 40'BT Road** Land Attached to VUDA App Layout @Korada Village, Padmanabam. Ph : 94929 31969, 90326 30254 [V- 3013]

■ **Land for Sale 2.3 Acres Coconuts** farm Ready for Layout / farm house Gold Star Junction, Kothavalasa. 8142275083, 9441391840 [G-4962]

PLOT FOR SALE

■ స్టీల్ ప్లాంట్ దగ్గరలో గల దేశపాత్రునిపాలెంలో వుడా ప్లాట్స్ అమ్మకానికి కలవు. 266 Sq.yds. మరియు 288 Sq.yds. అమ్మకానికి కలవు. ఫోన్ : 8074321619, 91000 29866 [V- 1002]

■ కొత్తవలస గ్రామం, దొరతోట దగ్గర నవజీవన్ పబ్లిక్ స్కూల్ చేరువలో 300 Sq.yds. (45'x60') VUDA అప్రూవ్డ్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్ : 90380 42060 [V- 778049]

■ గజం - 4000/- మాత్రమే, విజయనగరం - గజపతినగరం హైవేకి 3 km దూరంలో బిళ్ళలవలస దగ్గర కలదు, VZM - గుణుపూర్‌పేట దగ్గర ఉడా ప్లాట్స్, గ. 8500/-. ఫోన్ : 80742 00925 [V- 5203]

■ కొత్తవలస ఆదిత్యనగర్ నందు ఈస్ట్ ఫేసింగ్‌లో గల 222 గజాలు (40x50) VUDA Plot అమ్మకమునకు కలదు. LP No.28/2010. ఫోన్ : 94937 07906 [V-1375]

■ 6,50,000/కే వైజాగ్ సిటీకి అతి చేరువలో సొంత ఇంటి స్థలం, మంచి ఇన్వెస్ట్‌మెంట్ & ఎక్కువ రిటర్న్స్ పొందే అవకాశాం. ఫోన్ : 96526 35807 [V-585]

■ గజం 3వేలు, 1600/- స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే. విశాఖపట్నం సిటీ నుంచి శ్రీకాకుళం హైవే రోడ్, రణస్థలం సమీపంలో. మెయిన్ రోడ్డు పక్కన. Contact Owner : 76619 73283, 83744 82518 [V-1379]

■ సింహాచలంకు 5 కి.మీ.దూరంలో వెంటనే ఇల్లు కట్టుకొడానికి 100, 120, 140, 160, 200, 300 చ॥గ॥ స్థలాలు అమ్మకమునకు కలవు. ఫోన్ : 77990 97519 [V- 2048]

■ భీమిలి దొరతోట రోడ్డులో 50 సెంట్లు, **BCBS** లే అవుట్‌లో 210 చ॥గ॥ S/F రోడ్డు సోల, గజం : 10,000/- & ముక్కామలలో 667 చ॥గ॥ N/E, R.K. సవిత్ర - II లో 215 చ॥॥ E/F కలవు. ఫోన్ : 86883 80054 [V- 579]

■ విజయనగరం అయినాడ జం॥ 5వ బెటాలియన్ ఎదురుగా VMRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ 200 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ ఇంటి స్థలం అమ్మకానికి కలవు. ఫోన్ : 94625 55999 [V- 2369]

■ **GVMC** పరిధిలో 5 లక్షలకే 116 గజాలు స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.లో, దువ్వాడకి 9 కి.మీ.లో, అనకాపల్లి 7 కి.మీ.లో డైరెక్ట్ పార్టీ సేల్. ఫోన్ : 62810 62644 [V- 5200]

■ విశాఖపట్నం-తిమ్మాపురం బీచ్‌రోడ్డుకు అతి సమీపంలో ఉడా అప్రూవల్ లేఅవుట్ నందు నార్త్‌ఫేసింగ్ (40×55) 245 గ॥ స్థలం అమ్మకంనకు కలదు. 77299 50617 [G-461]

■ **Desapatrunipalem - Parawada (M)** 235.5 Sq.yds, Plot No.26, W/F in Residential Area,100 mts From Main Road. Direct Parties Ph: 9000025770/8247292293 [HA-412]

SITE FOR SALE

■ **INS** కళింగ ముందర - చేపలుప్పాడ, 253 గజాలు - ప్లాట్ నెం.110, కాంపౌండ్ వాల్, ద & ప 40'రోడ్లు, ప్లాట్ అమ్మకానికి. ఫోన్ : 79810 40301 [V-1378]

■ కంచరపాలెం హైవేలో 100 గజాల స్థలం అమ్మకమునకు కలదు. హైవే ఫేసింగ్. ఫోన్ : 96663 47777 [V-778191]

■ పాయకరావుపేటలో రాజుగారు బీడులో గెస్ట్‌హౌస్ వెనుక 1450 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 98489 11786 [V-697646]

■ కె.కోటపాడుకి 3 కి.మీ దూరంలో మరియు దేవరాపల్లికి 2 కి.మీ దూరంలో 100 గజాల స్థలం with land converson తో అతి తక్కువ ధరలకే కలదు. ఫోన్ : 89196 47956, 63046 50830 [V- 791142]

TO - LET

■ **Flat for Rent New 3Bhk** Narasimha Nagar, Opp Rythu Bazar, 2 Car Parkings North facing Cont: 9966861243 [G-4985]

RENT / SALE

■ ఇండస్ట్రియల్ ప్లాట్ అద్దె / అమ్మకం అనకాపల్లి జిల్లా, కొత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో NH కి 100 గజాల దూరంలో, 6500 Sft, షెడ్డు, 40 HP ట్రాన్స్ ఫార్మర్ అన్ని వసతులతో అమ్మకం / అద్దెకు వెంటనే సంప్ర : 77991 83399 [V-778111]

RENT / LEASE

■ **Granite industry for rent** / lease 3600Sq.mtrs with 100kva power in gurrampalem, industrial estate. 8121003929, 9581239724 [G-4975]

WANTED RESTAURANT

■ విశాఖపట్నం సిటీలో జగదాంబ, రామాటాకీస్, MVP కాలనీ, డైమాండ్ పార్క్ ఏరియాలలో & మేజర్ లోకేషన్‌లో రన్నింగ్‌లో ఉన్న రెస్టారెంట్ అద్దెకు / లీజుకు కావలెను. సంప్ర : 91336 95666 [V- 1142]

మరిన్ని క్లాసిఫైడ్స్ 6వ పేజిలో

WATER PROOFING

■ **P.S. Water Proofing Solutions.** slab leakages, Bathroom floor leakages, all building Water proofing solutions. Ph : 98484 79406, 80084 55377 [V- 780457]



AGRI BUSINESS

■ మొక్కలకు సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు : ఫెర్టిలైజర్, బాక్టీరిసైడ్, ఫంగిసైడ్, వైరిసైడ్, నెమటిసైడ్ కమిషన్ మీద సేల్స్‌కు డీలర్స్ కావలెను. గోమాత ఓర్గానిక్స్. ఫోన్: 95815 84722, 86393 44628 [V- 9561]

BUSINESS OFFER

■ **Training & Placement institute** ఇన్వెస్ట్మెంట్ కొరకు 30-50 లక్షలు వడ్డీకి అమౌంట్ కావలెను. హామీగా భూమి మార్టిగేజ్ చేయబడును. ఫోన్ : 63015 82696 [V- 9580]

■ ఫుడ్ ఐటమ్స్ తయారు చేసే వారికి 35% సబ్సిడీతో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా లోన్ ఇవ్వబడును. ఫోన్ : 63015 82696 [V- 9579]

■ వెస్టన్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్ తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2585]

■ వివేకం వెల్త్ మేనేజ్‌మెంట్‌తో భాగస్వాములుగా చేరడానికి పార్టనర్స్ కావాలి. ఫోన్: 9030551569కి సంప్రదించండి. [HA-24531]

■ అన్ని ప్రాంతాలలో BIO-BAGS బ్రాండ్ క్యారీబ్యాగ్స్ పరిశ్రమలు/ స్టాక్ పాయింట్లు నిర్వహించ గల స్త్రీ/పు ఇంచార్జులు కావలెను. మీ పెట్టుబడిపై ప్రతి నెల ఫిక్స్‌డ్ లాభం + జీతం పొందండి! ఫోన్: 7013544075 / 7386036562. [H-783718]

■ **73 M3 AAC Light Weight** Brick Factory Machinery, 3 Autoclaves and Shed for Sale. Phone: 7396443322 [WB-25364]

CATERING SERVICES

■ కనకమహాలక్ష్మి కేటరింగ్: వివాహాది శుభకార్యములకు, ఇతర పంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 93463 04680, 92471 29764 [V- 5154]

GOLD LONS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 76]

INTERIORS

■ **Cubboards, Modular Kichens,** Ceiling work, Interiors works and Constructions, All Time Interiors. Ph: 95532 97482 [V-202]



NUMEROLOGY

■ న్యూమరాలజీలో పిల్లల పేర్లతో బంగారు భవిష్యత్‌కై & ఆస్ట్రాలజీ, వాస్తుల ద్వారా మీ సమస్యలకు సులువైన పరిష్కారాలకై శ్రీనివాస్‌సాయి, RTC కాంప్లెక్స్, అభయహోటల్ వెనుక వైజాగ్. ఫోన్‌లో కన్సల్టేషన్ కలదు. ఫోన్: 81791 66777 [V- 1318]

OLD AGE HOME

■ శాంతి హెల్త్ కేర్, వృద్ధులకు మీ ఇంటివద్దకే వచ్చి సేవలు అందిస్తాము, పనిచేయుటకు మనుషులు పంపిస్తాము. సంప్రదించవల్సిన ఫోన్ : 97055 90011 [V- 778048]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11215]

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791141]

■ యెహోవనిస్ **Seniors Citizen Home:** వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మాదవదార : 97047 13010 [V- 791140]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791136]

T.V. REPAIR

■ **SVS TV రిపేర్స్ : 83677 16961** LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791210]

■ **93901 94160 SK** ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేర్ చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5198]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1376]



■ **Wanted Experience teachers for VIII-X** (Eng, Phy, Biology, Social) Salary : Halfday 8K - 10K, Fullday : 12K-15K Little Garden School, Townkotha Road. Ph : 98486 97336 [V- 5204]

■ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేయుటకు 10th పాసైన మేల్ / ఫిమేల్ సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గంటలు డ్యూటీ, 26 రోజులకి జీతం : 12,000/- PF + ESI కలదు. ఫోన్: 99488 42054, 80197 26164 [V-1391]

■ విశాఖపట్నంలో సెక్యూరిటి గార్డ్స్ 35 మంది కావలెను. ఎత్తు 5'.6" 10th పాస్/ఫెయిల్, ఉచిత భోజనం+ నివాసం జీతం:14,000, PF &ESI ✆ 95337 73801 [B-1234919]

■ **Wanted Teachers for LKG - 2nd** Std., with English Fluency. Salary : 10K - 12K. Little Garden School, Townkotha Road. Ph : 98486 97336 [V- 5204]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 8309974722 [G-784286]

■ వృద్ధులను, బెడ్ పేషెంట్‌లను పక్షవాతం ఉన్నవారిని వారి ఇంటివద్దనే ఉంటూ చూసుకొనుటకు ఆడ మరియు మగ ఆయాలు, కేర్‌టేకర్స్, నర్సులు విజయవాడ కావలెను. జీతం 12K - 25K ✆ 91608 35559, 78158 35561 [B-363]

■ సాత్వికాస్ మిల్లెట్స్ ఫుడ్ ప్రొడక్ట్స్ వారి ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి జిల్లాల వారిగా డిస్ట్రిబ్యూటర్ కావలెను. సంప్ర: దివా ఫుడ్ డిస్ట్రిబ్యూటర్స్, www.sathvikas.in ✆ 9014078914, 9966660227. [T-1140410]

■ విశాఖపట్నం పరవాడలో 45 మంది సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, జీతం : 11,000/-, PF & ESI, ఉచిత నివాసం, డ్యూటీలో భోజనం ✆ 70322 40555 [B-1234928]

■ శ్రీ చక్ర మిల్క్ & మిల్క్ ప్రొడక్ట్స్‌కు ఏరియా వారిగా ఏజెంట్స్, డిస్ట్రిబ్యూటర్స్, సూపర్ స్టాకిస్ట్స్, ఎగ్జిక్యూటివ్స్ & పార్లర్ కొరకు సిబ్బంది కావలెను. ఫోన్ : 73373 64999 [V- 791135]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రూమ్ బాయ్స్ (M) కావలెను. ఫోన్ : 92462 34599 [V- 1141]

■ **Wanted Marketing Executives (M/F),** Qlf : 10th & Above. Sal + Commission. Vizage Srivalli Educational Centre, Opp. Gopalapatnam Police Station. Ph : 83419 09899, 85559 48419 [V-749994]

■ **Wanted Experience Computer** Operator, Receptionists and Dental Assistants for Reputed Dental Hospital. Call : 92466 30370 [V- 9584]

■ విశాఖపట్నంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (Ex.Servicemen) అర్జెంటుగా కావలెను. మంచి జీతం కలదు. ఫోన్ : 72078 98535, 86860 31666 [V- 9585]

■ **Immediate Hire for Primary Teachers** (F) Required in Gajuwaka Freshers & Exp. Graduates Having Fluency in English is a Must. Ph : 70934 88276 [V- 791143]

■ రోజుకి 4 గం॥లు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. జీతం : 8K to 10K + ఇన్సెంటివ్. ఫోన్ : 74165 10738 [V-749995]

■ వైజాగ్ వృద్ధుల ఆశ్రమంలో పనిచేయుటకు ఆయాలు, నర్సులు కావలెను. భోజనం + వసతి ఉచితం. జీతం : 10,000/- ఫోన్ : 96404 28395, 99598 04466 [V- 791145]

■ **Wanted Marketing Manager Sal : 15 to** 20k, Comm + Petrol & Female Computer Operator Telugu, Hindi, Send : Baio Data Watsapp : 79816 34949, Dondaparthi, VSP. [V- 778110]

■ **Consultancy & Construction** ప్రముఖ సంస్థ నందు కంపెనీలో ఆఫీస్ నందు ఆఫీస్ స్టాఫ్ పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్ కావలెను. జీతం : అర్హత బట్టి. ఫోన్: 97045 38022 [V- 778113]

■ **Wanted Teachers 6th to 10th** English, Hindi. Bhavisya E.M. School, Poorna Market, Opp : Chandu Sweets. Cont : 90006 58421 [V- 791202]

■ **Accountants-2, Marketing** Executives-2, Telecallers-4, Exp.2 yrs. గాజువాక, విశాఖ నార్త్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. Cont : mail :sribhavanirecruits@gmail.com [V-9543]

■ ఆఫీస్ బాయ్స్, హెల్పర్స్, సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, క్లీనింగ్, వంట పని వారు కావలెను. RSR కన్సల్టెన్సీ 3rd ఫ్లోర్, విమల్ షోరూమ్ పైన జగదాంబ సెంటర్, వైజాగ్. వాట్సాప్ : 77029 59468 [V-286]

■ భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు బ్రాంచ్ మేనేజర్స్, డ్రైవర్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్, ప్రోసెసింగ్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ఫోన్ : 99661 28900 [V-778046]

■ **Wanted Staff** రిసెప్షనిస్ట్ ఫీమేల్-2, డాక్యుమెంట్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, పాంప్లెట్స్ పంచుటకు బాయ్స్ కావలెను. ఫోన్ : 88865 66412 [V- 778041]

■ డైరెక్ట్ జాబ్స్ న్యూ ఆఫీస్ కొరకు అడ్మిన్ టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్ టెక్నిషయన్స్, ప్యాకింగ్ & డెలివరీ 10th to డిగ్రీ Male (or) Female. జీతం : 12k to 15k. ఫోన్ : 90324 21867 [V-778042]

■ **OLA, UBER** లలో అనుభవం కల్గిన కార్ డ్రైవర్లు కావలెను. పెదవాల్తేరుకి దగ్గరగా ఉన్న వారికి ప్రాధాన్యత Cont : కమాండర్ RRK మూర్తిగారు. ఫోన్ : 99081 31420 [V- 3052]

■ ఫర్నిచర్ డెలివరీ ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. (జీతం : 16000/-) & హెల్పర్స్, సూపర్‌వైజర్ కావలెను. ఫోన్ : 77299 49079 [V-9574]

■ ఆర్గానిక్ ప్రొడెక్ట్స్ (హెల్త్, పర్సనల్, అగ్రికల్చలర్), ఆయుర్వేదిక్ మస్కిటో ప్రొడెక్ట్స్ సేల్స్ కొరకు డిస్టిబ్యూటర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సీతంపేట, వైజాగ్. ఫోన్: 70953 13906 [V-2113]

■ **Wanted Lady Teachers with 3 years Exp.** from LKG to 2nd Std, English fluency must. * N.T.School, Akkayyapalem, VSP-16. Ph : 93987 09459 [V-3668]

■ **UC INFO - TECH** నూతన సంస్థ నందు పనిచేయుటకు (28సం॥లోపు) యువతీ, యువకులు కావలెను. జీ : 20 to 25K, అర్హత : 10th to PG. సంప్ర : 63051 36884 [V-2105]

■ డిటిడిసి కొరియర్ **MVP Colony** లో చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. Sal : 10,000/-. ఫోన్ : 91333 83004, 98484 88933 [V-9576]

■ నిరుద్యోగులకు కారు టెక్నీషియన్, కారు సేల్స్ అసిస్టెంట్స్, Hotel Industry Chef, Food Associate, కంప్యూటర్, టైపింగ్, ఇంగ్లీష్ కోర్సులకు ఉచిత శిక్షణ, హాస్టలు, ఉద్యోగము కల్పించబడును. వయస్సు : 18-30సం॥ వైజాగ్. ఫోన్: 77024 76339, 90143 50860 [V- 9577]

■ విశాఖపట్నంలోని జనరిక్ మెడికల్ షాపు నందు పని చేయుటకు అనుభవం కలిగిన అభ్యర్ధులు కావలెను. సంప్ర॥ 7287878753, 9248519189 [G-556]

■ **Speech therapist-1,** Occupational therapist-1, Special educator-1 Location: vizianagaram. Call : 81060 30329, 94945 89726. [S-1227261]

■ ఋషికొండ, ఎండాడ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 hrs. డ్యూటీ, జీతం : రూ.15,000/- సంప్రదించండి ✆: 97057 67888, 97051 56111 [R-169]

■ ★★ ₹ **2000/-** GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా/ రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజూ ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్, ✆ : 73823 72672 ★★ [R-767]

■ ప్రముఖ సంస్థ నందు ఇంటి వద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. పార్ట్ టైం/ఫుల్ టైం. స్త్రీలకు ప్రత్యేకంగా.. జీతంః 18000/- జెన్యూన్ జాబ్. 95158 55341 [G-4986]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, నర్సులు, ఆయాలు, వార్డ్ బాయ్స్ భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931 / 9246585901. [HA-8326]

■ **Wanted marketing exe (Field** Work) SAL 15K and Telecaller for Software Company Ph: 7660806484. [WB-25919]

■ **Wanted BTech Mech. Freshers** for Trainee Role at Patancheru Hyd Manufacturers of Aerospace, Defence, Power Salary 12k. with accommodation Email: industries.bhargava@gmail.com [WB-25050]

■ ప్రముఖ కంపెనీకి Sr. అకౌంటెంట్స్, Jr. అకౌంటెంట్స్, ఆఫీస్ బాయ్స్, పర్సనల్ సెక్రటరీ డ్రైవర్స్, కుక్స్ (భార్యాభర్తలు) బౌన్సర్స్ కావలెను. ✆ : 63035 92174; 63027 63044 [R-4932]

■ **For Reputed 3 Star Hotel** at Kurnool require. Asst., Manager - Graduate with 6-8 years' Experience in the Hotel Field. Accountant - Graduate with 8-10 years' Experience worked with IDS Software, Handling Accounts with Tally Prime & Income Tax Filing and etc., Stores Incharge - Graduate with 5-6 years' Experience in Handling Stores Material. Email: raghunathdyechempvtltd@gmail.com, Cell: 99595 22433 / 73865 10810. [L-765689]

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పనిచేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన, హోటల్ దసపల్లా కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం ✆ 94409 90985 [B-370]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీ లించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా...

రక్తదాన శిబిరం రేపు

కొయ్యూరు: బీజేపీ నాయకుడు లోకులగాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 22న శరభన్నపాలెంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ నాయకులు హాజరుకానున్నట్టు పేర్కొన్నారు.

చెక్‌డ్యాం కోసం వినతి

డుంబ్రిగుడ: గుంటసీమ పంచాయతీ నిమ్మగుడ గ్రామాన్ని సర్పంచ్ నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. ఇక్కడ చెక్‌డ్యామ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెక్‌డ్యామ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు వినతి అందజేశామన్నారు. చెక్‌డ్యామ్ నిర్మిస్తే సుమారు 200 ఎకరాలకు సాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. నేత బాలాజీ, రైతులున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న అల్లూరి యువజన సంక్షేమ సంఘం సభ్యులు

గూడెంకొత్తవీధి : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటానికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అల్లూరి సీతారామరాజు యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షురాలు ముక్కలి కళ్యాణి ఆధ్వర్యంలో కుంకుంపూడి పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. దివంగత నేతలు కొట్టగుళ్లి చిట్టినాయుడు, గొడ్డేటి దేముడు, ఎంవీవీ సత్యనారాయణల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ బుజ్జిబాబు, నేతలు మహేష్ పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని శనివారం నిర్వహించారు. అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాబూరావు, మంగు, భగత్‌రాం, సుబ్బారావు, చిన్నస్వామి, వెంకటబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

గూడెంకొత్తవీధి : కొత్తగూడెం, నీలవరం గ్రామాల్లో ఏవో మధుసూదన్ శనివారం పర్యటించి, ఈ-పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ-పంట నమోదు వల్ల పంట నష్టం, రైతు భరోసా తదితర సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. వచ్చేనెల 5వ తేదీ లోగా రైతులంతా ఈ-పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ సిబ్బందికి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతాలతో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సిబ్బంది బలరామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలు



పాలమామిడిలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను గ్రామస్తులకు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: రాష్ట్రంలో ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలం పాలమామిడి పంచాయతీ కేంద్రంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామంలో 156 గడపలకు ఆమె పర్యటించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. రైతు భరోసా, జగనన్నతోడు, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత,ఆ సరా, విద్యాదీవెన వంటి పథకాలు అందుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనం, సమస్యలను గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ టి.నరసింగరావు, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గాయత్రి, సర్పంచ్‌లు రాంబాబు కొండబాబు, వైఎస్సార్‌సీపీ మండల మండల నాయకులు వలయ్య పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం సచివాలయ వ్యవస్థ

జి.మాడుగుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో సింగర్బ గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆమె శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు చేరవయ్యేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ఒక్కో సచివాలయానికి రూ.20లక్షలు నిధులు ప్రభుత్వం కేటాయించినట్టు ఆమె చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మన్యప్రాంత పురోగాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. సచివాలయాల్లో మధ్యాహ్నం 3 నుంచి 5గంటలకు వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని సిబ్బందికి ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్బ నరసింగరావు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, ఎంపీపీ కొర్రా పద్మ, తహసీల్దార్ కె.అప్పలస్వామి, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, పీఆర్ డీఈ నరేన్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీలు సన్యాసిదొర, లక్ష్మి, సర్పంచ్‌లు కొండమ్మ, రాంబాబు, ఏఈ వెంకటలక్ష్మి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండం నాయుడు, నాయకులు చినబాబు ఆచారి, చిట్టిబాబు, గంగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

కేజీబీవీ ప్రత్యేకాధికారిగా ఉష



ఎం.ఉష

గూడెంకొత్తవీధి : స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారిగా ఎం.ఉష శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రత్యేకాధికారిగా పనిచేసిన పార్వతీ జి.మాడుగుల బదిలీ అయ్యారు. కొయ్యూరులో పనిచేసిన ఉష బదిలీపై జి.కె.వీధికి వచ్చారు. విద్యార్థుల సంక్షేమంతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానన్నారు.

పీహెచ్‌సీ ఉద్యోగి ధర్మేంద్ర మృతికి సంతాపం



బి.ధర్మేంద్ర (ఫైల్)

చింతపల్లి రూరల్: లోతుగెడ్డ పీహెచ్‌సీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి.ధర్మేంద్ర శనివారం గుండెపోటుతో మృతి చెందినట్టు సిబ్బంది తెలిపారు. పెందుర్తికి చెందిన ఆయన గత కొన్నేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. స్వగ్రామంలో ఆయన మృతిచెందినట్లు సిబ్బంది తెలిపారు. ఆయన మృతిపట్ల పలువురు సంతాపం తెలిపారు.

బాధిత మహిళలకు న్యాయం చేయాలి

హుకుంపేట: జి.మాడుగుల మండలం వాకపల్లి గ్రామానికి చెందిన 11 మంది మహిళలకు 15 ఏళ్ల కిందట జరిగిన అత్యాచార ఘటనలో ఇప్పటివరకు న్యాయం జరగలేదని, దోషులను శిక్షించాలని గిరిజన మహిళ సంఘం జిల్లా కార్యదర్శి హైమావతి తదితరులు డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరారు.

అల్లూరి సభను విజయవంతం చేయాలి

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని ఈనెల 22న నిర్వహించే అల్లూరి సీతారామరాజు సభను విజయవంతం చేయాలని గిరిజన సంఘ నాయకులు ధనంజయ్ తదితరులు కోరారు. ఈ సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వహించారు.

ఆర్‌ఐటీలో ప్రవేశాలకు దరఖాస్తులు

చింతపల్లి రూరల్: స్థానిక ఆర్‌ఐటీలో సీట్ల కోసం రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీలోగా అర్హులైన విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలలో వెరిఫికేషన్ సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఆయా అభ్యర్థులు ఈ నెల 29న నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9491784540, 9494377833 నంబర్‌కు సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: మన్యంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయని, దాటే సాహసం చేయొద్దన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనారోగ్య లక్షణాలుంటే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు.



ఎంపీపీ ఈశ్వరి

డుంబ్రిగుడ: భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బాక ఈశ్వరి అన్నారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ బయటకు రావొద్దన్నారు. గెడ్డలపై వంతెన నిర్మాణం కోసం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కించుమండ సమీపంలోని సంపంగి గెడ్డపై వంతెన నిర్మాణం కోసం రూ.4కోట్లు నిధులు మంజూరైనట్టు తెలిపారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

అల్లూరి సభ ఏర్పాట్లు పరిశీలన



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ తదితరులు

చింతపల్లి: చింతపల్లిలో ఈనెల 22న నిర్వహించనున్న మంత్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ అన్నారు. అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి వందేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్‌ముండ, రాష్ట్ర మంత్రులు ఆర్.కె.రోజా, పీడిక రాజన్నదొర, గుడివాడ అమర్‌నాథ్ రానున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన జేసీ సాయి శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అభిషేక్, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజుతో కలిసి పరిశీలించారు. ఇందులో భాగంగా సభా వేదిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, అతిథుల వేదిక, భోజనాల సదుపాయం తదితర ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి, ఎంపీడీవో సీతయ్య తదితరులున్నారు.

అసత్య ఆరోపణలు తగవు



కె.రామారావు

గూడెంకొత్తవీధి : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సారథ్యంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీడీపీ, సీపీఐ, బీజేపీ నేతలు అసత్య ఆరోపణలు చేయడం తగదని లక్కవరపుపేట మాజీ సర్పంచ్ కంకిపాటి రామారావు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొండలు, వాగులు దాటి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దేవరాపల్లి పంచాయతీ గూనలంక గ్రామాన్ని సందర్శించారన్నారు. గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని రహదారి, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించేందుకు హామీ ఇచ్చారన్నారు. టీడీపీ, సీపీఐ, బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెప్పేందుకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

అనారోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి
- నెలల శిశువుల మృతిపై విచారం
- గుర్రగరువులో బాధిత బాలింతలకు పరామర్శ



మృతి చెందిన చిన్నారి ప్రవల్లిక తల్లి సింగారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్‌నర్సింగరావు



విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సాక్షి, పాడేరు: గిరిజన గ్రామాల్లో సీజనల్‌ వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్యాన్ని పొందాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సూచించారు. పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ గుర్రగరువులో మూణ్నెల్ల ఆడ శిశువులిద్దరు అనారోగ్య సమస్యలతో శుక్రవారం మృతి చెందిన సంఘటనపై ఆమె చలించిపోయారు. వెంటనే గ్రామంలో వైద్య సేవలందించారు. శనివారం ఉదయం బాధిత కుటుంబాలను ఏపీ మెడికల్‌ కౌన్సిల్‌ సభ్యుడు డాక్టర్‌ తమర్భ నర్సింగరావుతో కలిసి ఎమ్మెల్యే పరామర్శించారు. గర్భశోకంతో ఉన్న ఆయా బాలింతలను ఓదార్చారు. పిల్లలు చనిపోవడం బాధాకరమని, తల్లులంతా ఆరోగ్యకరంగా ఉండాలని, ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని సూచించారు. ఈదులపాలెం వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఇక్కడ గ్రామస్తులందరికీ చేస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ అందుబాటులో తెచ్చిన ఖరీదైన మందులు పరిశీలించారు. గ్రామంలో అనారోగ్య పరిస్థితులు తగ్గుముఖం పట్టేంత వరకు వైద్య శిబిరం కొనసాగించాలన్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రితోపాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోను మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. పంచాయతీ పాలకవర్గం, సచివాలయ ఉద్యోగులంతా తాగునీటి వనరుల క్లోరినేషన్‌కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జల్‌ జీవన్‌ మిషన్‌ పనులను వెంటనే ప్రారంభించాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మోదాపల్లి సర్పంచ్‌ కొర్ర మంగమ్మ, కించూరు, డి.గొందూరు సర్పంచులు వంతాల రాంబాబు, సీదరి రాంబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకన్న, ఊర్వశి, సూరిబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి/చింతపల్లి రూరల్‌: మండలంలోని తాజంగి కేజీబీవీ విద్యార్థిని పాటుకూరి గీతామాధురి మృతి పట్ల పాడేరు ఎమ్మెల్యే కొట్టిగుళ్లి భాగ్యలక్ష్మి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మడిగుంటకు చెందిన గీతామాధురి మృతదేహంతో స్థానికులు, కుటుంబ సభ్యులు శనివారం ప్రధాన **రహదారిపై ఆందోళన చేపట్టారు. అక్కడకు ఎమ్మెల్యే చేరుకుని విద్యార్థిని మృతికి గల కారణాలు అడిగా తెలుసుకున్నారు. పదో తరగతి చదువుతున్న గీతామాధురి అనా**రోగ్యం నుంచి తేరుకోవడంతో గురువారం తల్లి పార్వతమ్మ పాఠశాలకు తీసుకువెళ్లింది. చింతపల్లిలో ఈ నెల 22న ఓ కార్యక్రమానికి సాంస్కృతిక ప్రదర్శనగాను రిహార్సల్స్‌ చేస్తుండగా బాలిక కళ్లు తిరిగి పడిపోయిందని, ఆస్పత్రికి తరలించగా మృతి చెందిందని సిబ్బంది తెలిపారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ కనీసం పరామర్శించకపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతదేహంతో రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై బైఠాయించారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వెంటనే సర్వశిక్షా అభియాన్‌ పీవో శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే మాట్లాడారు. బాలిక తల్లికి కేజీబీవీలో ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ పత్రం రాసి ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. ఏపీ మెడికల్‌ కౌన్సిల్‌ సభ్యుడు నరసింగరావు, జెడ్పీటీసీ బాలయ్య, పార్టీ మండలాధ్యక్షుడు రవి, ఏఎంసీ కమిటీ చైర్మన్‌ జల్లి హలియారాణి, అరుకు పార్లమెంట్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌ పాల్గొన్నారు.

హైవేకి 63 హెక్టార్ల అటవీ భూముల కేటాయింపు

- అటవీ శాఖ చీఫ్‌ కన్జర్వేటర్‌ రామ్మోహన్‌రావు



హైవే అధికారులతో మాట్లాడుతున్న అటవీ శాఖ చీఫ్‌ కన్జర్వేటర్‌ రామ్మోహన్‌రావు

చింతపల్లి రూరల్‌: హైవే–516ఇ నిర్మాణానికి 63 హెక్టార్ల రిజర్వ్‌డ్‌ ఫారెస్టు భూములు కేటాయించేందుకు సర్వే చేస్తున్నట్లు అటవీ శాఖ చీఫ్‌ కన్జర్వేటర్‌ పి.రామ్మోహన్‌రావు తెలిపారు. కొయ్యూరు మండలం కాకరపాడు నుంచి చింతపల్లి వరకు కేటాయించనున్న అటవీ భూములను హైవే పీడీ అభిషేక్‌తో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా మీదుగా రాజమండ్రి నుంచి విజయనగరం వరకు హైవే నిర్మిస్తున్నామన్నారు. కొయ్యూరు మండలం నుంచి అనంతగిరి వరకు హైవే విస్తరణలో కృష్ణాదేవీపేట, చింతపల్లి, పాడేరు రేంజ్‌ పరిధిలో 63 హెక్టార్ల అటవీ భూమి కేటాయించామన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా పాడేరులో 120 ఎకరాల్లో ఎన్‌హెచ్‌ నిధులతో అడవులను అభివృద్ధి చేస్తామన్నారు. ఏడు వేల చెట్లను తొలగించాల్సి వస్తుందని, దీనికిగాను ఇతర ప్రాంతాల్లో మొక్కలు నాటుతామన్నారు. నర్సీపట్నం డీఎఫ్‌వో సీహెచ్‌ సూర్యనారాయణ, కృష్ణాదేవీపేట, చింతపల్లి రేంజ్‌ అధికారులు వెంకటరావు, శ్రీనివాసరావు, ఎన్‌హెచ్‌ ఇంజినీర్‌ భరత్‌ పాల్గొన్నారు.

బాల్య వివాహం నిలిపివేత

నర్సీపట్నం: పెదబొడ్డేపల్లిలో శనివారం రాత్రి బాల్య వివాహాన్ని పోలీసులు నిలుపుదల చేశారు. బాలిక(15) మైనర్‌ తీరకుండా యువకుడి(25)తో వివాహం చేయడంపై ఐసీడీఎస్‌, రెవెన్యూ సిబ్బంది నిలదీశారు. పెళ్లి కుటుంబ సభ్యులు వినకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఆ మేరకు పట్టణ ఎస్సై గోవిందరావు అడ్డుకుని ఇరు కుటుంబాలకు కౌన్సెలింగ్‌ ఇచ్చారు.

ఉపమాకలో నేత్రపర్వంగా కృష్ణాష్టమి



యశోద అలంకరణలో గోదాదేవి అమ్మవారు

నక్కపల్లి: ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి. ఉదయం గరుడాద్రి పర్వతంపై ఆసీనులైన స్వామివారికి విశేష పూజలు, నిత్యార్చనలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు నిత్యార్చనలు చేసి, క్షేత్రపాలకుడైన వేణుగోపాలస్వామికి కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా గోదాదేవి అమ్మవారిని యశోదగా అలంకరించారు. అమ్మవారు తన ఒడిలో చిన్నికృష్ణుని కూర్చొబెట్టుకుని ఉగ్గుపాలు పడుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామికి, యశోద అలంకరణలో గోదాదేవిరి సప్త హారతులతో పూజలు చేశారు. రకరకాల పిండి వంటలు, పండ్లు నివేదనగా సమర్పించారు. అనంతరం రాత్రి కోయిల్‌ తిరువాయిమొజి, ఉపదేశిరత్తిన మాల నిత్య సేవాకాలం నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్‌ తెలిపారు. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను చిన్నికృష్ణుడిని రాజాధిరాజ వాహనంలో ఉంచి గాలిగోపురం ఎదురుగా ఖాళీ స్థలంలో సంబరం నిర్వహిస్తామన్నారు. సంకర్షణ పల్లి కృష్ణమాచార్యులు, ఇల్లింద నరసింహాచార్యులు, గోపాలచార్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌ విద్యార్థులకు ‘మిషన్‌-ఐఐటీ-నీట్‌-2022’ శిక్షణ

తేగాడ ఆదర్శ పాఠశాలలో ప్రారంభించిన డీఈవో లింగేశ్వరరెడ్డి




తేగాడ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో డీఈవో లింగేశ్వర్‌రెడ్డి

కశింకోట: జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో మిషన్‌–ఐఐటీ–నీట్‌–2022 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని తేగాడ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్‌ విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన ‘మిషన్‌–ఐఐటీ–నీట్‌–2022’ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా ఐఐటీ–నీట్‌ తదితర పోటీ పరీక్షల్లో రాణించడానికి అవకాశం కలుగుతుందన్నారు. జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి మురళీధర్‌ మాట్లాడుతూ తమ శాఖ తరపున ఐఐటీ–నీట్‌ శిక్షణకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. బీసీ వెల్ఫేర్‌ డిప్యూటీ డైరెక్టర్‌ కె.రాజేశ్వరి, సోషల్‌ వెల్ఫేర్‌ జిల్లా కో–ఆర్డినేటర్‌ రూపావతి, మిషన్‌–ఐఐటీ–నీట్‌–2022 కో–ఆర్డినేటర్‌ విశ్వనాథం, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్య విద్య పీజీలో ప్రథమ స్థానం

- పాయకరావుపేట విద్యార్థి గుడివాడ సాయితేజ ప్రతిభ

పాయకరావుపేట: మెడికల్‌ పోస్టు గ్రాడ్యుయేట్‌ పరీక్ష ఫలితాల్లో పాయకరావుపేట విద్యార్థి డాక్టర్‌ గుడివాడ సాయితేజ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. విజయవాడలో డాక్టర్‌ ఎన్టీఆర్‌ ఆరోగ్య విశ్వ విద్యాలయం మెడికల్‌ పోస్టు గ్రాడ్యుయేట్‌ ఫలితాల్లో డెర్మటాలజీ, వేనిరేయాలజీ, లెప్రసీ విభాగంలో రాసిన పరీక్షలో ప్రతిభ చూపినట్లు అతడి తండ్రి, సామాజిక కార్యకర్త జి.వి.వి.సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సాయితేజకు పలువురు అభినందనలు తెలిపారు.



సాయితేజ

తెహ్రీ డ్యామ్‌ను సందర్శించిన అరకు ఎంపీ మాధవి



తెహ్రీ డ్యామ్‌ను సందర్శించిన ఇతర ఎంపీలతో అరకు ఎంపీ గొడ్డేటి మాధవి

సాక్షి, పాడేరు: ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ స్టడీ టూర్‌లో భాగంగా ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ డ్యామ్‌ను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, సహచర కమిటీ సభ్యులతో శనివారం సందర్శించారు. డ్యామ్‌ను సందర్శించేందుకు వెళ్లిన ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులందరికీ అక్కడ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించారు. న్యూ తెహ్రీలోని భాగీరథి నదిపై దేశంలోని అత్యంత ఎత్తయిన తెహ్రీ డ్యామ్‌తోపాటు అక్కడ అతిపెద్ద జల విద్యుత్‌ కేంద్రాన్ని వీక్షించారు.

అంతర్జాతీయ యోగా పోటీల్లో ప్రతిభ



యోగా పోటీల్లో అవార్డులు సాధించిన శ్రీకృష్ణ యోగా కేంద్రం విద్యార్థులు

తుమ్మపాల: అంతర్జాతీయ యోగా పోటీల్లో తుమ్మపాల శ్రీకృష్ణ యోగా కేంద్రం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు యోగా గురువు బుదిరెడ్డి నర్సింగరావు శనివారం తెలిపారు. గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు బెంగళూరులో ఆన్‌లైన్‌లో జరిగిన ఈ పోటీల్లో 40–55 ఏళ్ల విభాగంలో బి.నర్సింగరావు ప్రథమ, నాగమణి ద్వితీయ, 9–15 ఏళ్ల విభాగంలో బి.హర్ష తృతీయ స్థానంలో నిలిచారన్నారు. వీరితోపాటు మరికొంతమంది విద్యార్థులు వివిధ స్థానాల్లో నిలిచారన్నారు. ఎస్‌వీడీఎస్‌ కార్యదర్శి కర్రి జోగునాయుడు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు నడిపల్లి గణేష్‌, మాజీ సర్పంచ్‌ సన్యాసినాయుడు గ్రామపెద్దలు అభినందించారు.